
# ప్రేమపుంజంపై ప్రయాణం

ప్రియమైన మిత్రులారా,

బాబూజీ మహారాజ్ 1940ల్లో ఒక గ్రంథశ్రేణిని రచించడం జరిగింది; ఆ గ్రంథశ్రేణిని, మనిషి కేంద్రం వైపు చేసే అంతరంగ ప్రయాణంగా అభివర్ణించారు. కేంద్రము అంటే ఈ సృష్టి ఆవిర్భవించడానికి పూర్వం ఉన్న పరమ శుద్ధ స్థితి, ఈ సమస్తాన్ని సృజించినటువంటి మూల స్థితి. అలాగే దారిలో ఏర్పడే అవరోధాలను గురించి కూడా వారు వివరించడము, ఆ అవరోధాలను అధిగమించేటువంటి పరిష్కారాలను కూడా సూచించారు. ఇంతకంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇది చాలా సరళమైన ప్రయాణం అని చెప్పడం. ఆయన ఈ పరిష్కారాన్ని మనకు ఉచితంగా అందించడమే గాక, తనను తాను మార్గదర్శిగా సేవలందించడానికి కూడా తన సంసిద్ధతను వెల్లడి చేయడం. ఈ ప్రయాణం మనకు తేలికగా అర్థమయ్యేలా చాలా సరళమైన చిత్రాల ద్వారా తెలియజేశారు. పరమ గుహ్యమైనటువంటి ఈ విజ్ఞానం అకస్మాత్తుగా మొత్తం ప్రపంచానికి అందుబాటులోకి వచ్చేసింది. బాబూజీ తన వద్దకు వచ్చినవారినందరినీ, ఏ సంస్కృతికి సంబంధించినవారైనా, ఏ వయసువారినైనా, ఎటువంటి నేపథ్యాల నుండి వచ్చినవారినైనా, ఎటువంటి వివక్షా లేకుండా అందరినీ స్వాగతించారు. మనందరమూ ఆ కేంద్రమువైపు ప్రేమలో ముందుకుసాగుతూ మనుషులుగా మనలోని అతి ఉత్కృష్టమైన సత్తాను ఆవిష్కరించాలన్నది వారి స్వప్నం. ఆయన తన ప్రత్యక్షానుభవంతో మనకు

మార్గదర్శనం చేశారు; ఈ ప్రయాణాన్ని శాస్త్రీయంగా విశదీకరించారు; ఆయన వివరించిన చిత్రాలు, ఆదేశాలు  అన్నీ కూడా నిర్దుష్టంగా, స్పష్టంగా, సరళంగా ఉంటాయి.

అందులో 23  వలయాల చిత్రం, మనం  కేంద్రమువైపు ప్రయాణించే క్రమంలో ఎదురయ్యే వివిధ దశలు, వివిధ స్థాయిలను వెల్లడిస్తుంది. మనం చివరి వలయం వద్ద ప్రారంభిస్తాం; సూక్ష్మశరీర నిర్మాణంలోని వివిధ  చక్రాల గుండా ప్రయాణిస్తాం. ఈ చక్రాలు మూడు క్షేత్రాలలో కూడా కనిపిస్తాయని బాబూజీ వివరిస్తారు – హృదయ క్షేత్రం, మనో క్షేత్రం, కేంద్ర క్షేత్రం. ఇవన్నీ కేంద్రాన్ని చేరుకునే ముందు వచ్చే దశలు. బాబూజీ వివరణలతో మీకు పరిచయం లేకపోయినట్లయితే, ఈ విషయంపై వారు వాసిన ఈ మూడు పుస్తకాలను చదవండి – సత్యోదయం, రాజయోగ ప్రభావము, అనంతం  వైపు. ఇంతకంటే శ్రేష్ఠమైనది




హార్ట్‌ఫుల్నెస్ యోగాలోని 23  వృత్తాలు

ఆ యాత్రను మీరే స్వయంగా ప్రత్యక్షానుభవం ద్వారా తెలుసుకోవడం. అయితే, ఎలాగైతే ఈ లాటిట్యూడ్స్, లాంగిట్యూడ్స్ లేవో,  అలగే ఈ 23  వలయాలు కూడా నిజంగా లేవు. కేవలం అర్థం చేసుకోవడానికి సూచికలు మాత్రమే.

ఈ  అంతరంగ యానం జరిగేలా నడిపించేదేది?  ఒక కాంతిపుంజంపై సాగుతుంది మన ప్రయాణం. కాని మార్గమధ్యంలో అడ్డంకులుంటాయి. ఏమిటీ అడ్డంకులు? వీటిని అధిగమించడం ఎలా?

ఎలాగైతే ఒక  కాంతికిరణం పారదర్శకంగా ఉండేటువంటి అద్దం ద్వారా ప్రవేశించినప్పుడు కూడా ఏ విధంగా వక్రంగా తిరుగుతుందో, అలాగే ఈ ప్రేమ అనే కాంతిపుంజం కూడా చాలా

ఎలాగైతే ఒక  కాంతికిరణం పారదర్శకంగా ఉండేటువంటి అద్దం ద్వారా ప్రవేశించినప్పుడు కూడా ఏ విధంగా వక్రంగా తిరుగుతుందో, అలాగే ఈ ప్రేమ అనే కాంతిపుంజం కూడా చాలా సూక్ష్మమైన ఫిల్టర్ల ద్వారా దారి  మళ్ళే అవకాశం ఉంటుంది. అటువంటి ఫిల్టర్లు లేకపోయినట్లయితే కేంద్రం నుండి నేరుగా ప్రవహిస్తూండే ఆ శుద్ధ ప్రేమను మనందరమూ అనుభూతి చెంది ఉండేవాళ్ళం.

సూక్ష్మమైన ఫిల్టర్ల ద్వారా దారి  మళ్ళే అవకాశం ఉంటుంది. అటువంటి ఫిల్టర్లు లేకపోయినట్లయితే కేంద్రం నుండి నేరుగా ప్రవహిస్తూండే ఆ శుద్ధ ప్రేమను మనందరమూ అనుభూతి చెంది ఉండేవాళ్ళం. అప్పుడు మనకు ఈ అంతరంగ యాత్ర అవసరమయ్యేది కాదు. కాని మానవ అస్తిత్వం  యొక్క స్వభావంలోనే ఈ ఫిల్టర్లున్నాయి; ఫలితంగా మనం ఒక్కొక్క అడుగూ వేసుకుంటూ ఈ ప్రయాణం ఈ 23  వలయాల ద్వారా చేయవలసిందే; ఇలా  మనం  కేంద్రంవైపు కదులుతున్న కొద్దీ మన  సామర్థ్యం పెరుగుతూ మన  సత్తా మరింత వికసిస్తూ ఉంటుంది.

చుట్టుకొలతకూ, కేంద్రానికీ మధ్య ఈ ఫిల్టర్లు అనేకం ఉన్నాయి. మొట్టమొదటి వృత్తం బయట  మన  ప్రేమ బాహ్యోన్ముఖంగా ఉండి మన  కోరికల ఆకర్షణ-వికర్షణలకు లోనవుతూ ఉంటుంది. ఉదాహరణకు, చిన్నపిల్లల ప్రేమ బొమ్మలపైన; ప్రాయంలోఉన్నవాళ్ళకు శృంగారంపైన, స్నేహంపైన; పెద్దవాళ్ళైతే కుటుంబ జీవనంపైన, ఉద్యోగాలు, అభిరుచులు,

ఆటలు, ఆస్తులపైన, డిజిటల్ పరికరాలపైన  ఉంటూ ఉంటుంది. ఒక్కోసారి దురాశ, అసూయ, పోటీతత్త్వం, పగ, ద్వేషం ఇత్యాదివి ప్రబలంగా ఉంటాయి. ప్రేమ అప్పుడు స్వార్థపూరితంగానూ, నేను-నాది అనే తత్త్వంలో మునిగిపోయుంటుంది. ఇలా  జరిగినప్పుడు మన  ప్రేమ ఇరుక్కుపోతుంది. ఎలాగైతే కాంతి గలాక్సీల మధ్యలో ఉండే బ్లాక్ హోల్స్ లో ఇరుక్కుపోతుందో అలా.  అభ్యాసం ద్వారా క్రమక్రమంగా మనం  ఈ ఉద్వేగాలపై పట్టు సంపాదించి, మరింత మెరుగైన అవగాహనతోనూ, మరింత మెరుగైన ఆలోచనా విధానం వల్ల, ఒక ఉన్నతమైన వస్తువుపై దృష్టిని కేంద్రీకరించగలుగుతాం. ఒకవైపు మన  కుటుంబం, మన  పని, వగైరాల  పట్ల మన  ప్రేమను కొనసాగిస్తూనే  ఒక  ఉన్నతమైన ఎరుకను కూడా పెంపొందించుకోవడం జరుగుతుంది. ఈ ఉద్వేగాలపై పట్టు  రావడం  అనేది మొట్టమొదటి పునాదిగా ఏర్పడుతుంది మనలో. ఈ  బలంతో, మనం  మార్గంలో కొనసాగుతున్నప్పుడు వివిధ  మలుపుల్లో మనలను మనమే  ఎదుర్కోవలసి ఉంటుంది.

హృదయంలో,  హృదయ క్షేత్రంలోని ఈ  అయిదు  వలయాలతో  మన  యాత్రను ప్రారంభిస్తాం. ఒక్కొక్క కూడలిలోనూ  ఒక్కొక్క  ఉద్వేగపరమైన  ఫిల్టర్  ఎదురవుతుంది,

హృదయంలో,  హృదయ క్షేత్రంలోని ఈ  అయిదు  వలయాలతో మన  యాత్రను  ప్రారంభిస్తాం. ఒక్కొక్క కూడలిలోనూ  ఒక్కొక్క ఉద్వేగపరమైన  ఫిల్టర్  ఎదురవుతుంది, కోరికలతో ప్రారంభమవుతుంది.

కోరికలతో  ప్రారంభమవుతుంది.  ఇటువంటి  ఫిల్టర్ పై  పట్టు  సంపాదించడం ద్వారా క్రమక్రమంగా  పరివర్తన సంభవిస్తూ ఉంటుంది.

మన  అనుభవంలోకి వచ్చే  ఫిల్టర్లన్నీ కూడా మనకు తెలిసినవే. ఉదాహరణకు  భార్యాభర్తల సంబంధంలో మనం  ఒకరికొకరు బందీలమై ఉంటాం. కొన్ని వందల జంటలల్లో మూడో నాలుగు జంటలు నిజమైన ప్రేమ కలిగి ఉంటారు. చాలా వరకూ ఇరువురూ కూడా  ఒకరి స్వాధీనంలో మరొకరుండాలని పరస్పరం ప్రయత్నిస్తూంటారు. మిగిలిన ఫిల్టర్లలో, మన నమ్మకాలు, మతపరమైన నమ్మకాలు కూడి ఉంటాయి. వీటి వల్ల ఇతర  నమ్మకాలుండేవారి పట్ల దురభిమానానికి దారి తీస్తుంది, అది  మతం  కావచ్చు, రాజకీయాలు కావచ్చు, ఆదర్శాలు కావచ్చు. ఇక  ఆ తరువాత మన స్వంత సిద్ధాంతాలుంటాయి, వాటిని మనం సాధారణంగా ఎంతో గట్టిగా పట్టుకొని ఉంటాం.   ఉదాహరణకు న్యాయం అనీ, నిజాయితీ

అని. వీటిల్లో చాలా వరకూ చాలా గొప్పవే అయినప్పటికీ, వీటి పట్ల మరీ పిడివాదనతో మన ఇష్టాలను కనబలిస్తే క్షమించలేని పరిస్థితి ఏర్పడి, విడిచి పెట్టేయలేక మనం రైటు అని నమ్మినదాని కోసం ఎప్పుడూ పోరాడుతూనే ఉంటాం. దీని వల్ల వక్రత ఏర్పడుతుంది – మనం జనాన్ని ద్వేషిస్తూ ఉండిపోతాం కూడా – అప్పుడు ఈ ప్రేమ అనే కాంతి పుంజాన్ని కేంద్రం వైపుగా గాకుండగా దానికి విరుద్ధమైన దిశలో ప్రయాణించేలా చేస్తాం.

దీనికి మంచి ఉదాహరణ 'స్టార్ వార్స్' లోని 'అనాకిన్' 'స్కయ్ వాకర్' పాత్ర. ఫోర్స్ లో బ్యాలన్స్ పునరుద్ధరించడానికి అవసరమైన శక్తి కలిగిన 'జేడీ' గా ఎంపికయ్యే అవకాశం ఉండింది; 'అనాకిన్' కరుణ కలిగిన ఇతరులను గురించి ఆలోచించగలిగేటువంటి యువకుడు కూడా. కాని అతను ఆ తరువాత కొన్నాళ్ళకు తన తల్లి మృతికి, తన ప్రియురాలైన 'పద్మే' మృతి వల్ల విపరీతంగా పగ ఏర్పరచుకుంటాడు; ఫలితంగా అతను చివరికి మంచివాడైనప్పటికీ కూడా 'డార్త్ వేడర్' గా మారిపోవలసి వస్తుంది.

అహం అనేది మన అస్తిత్వం యొక్క చీకటి పార్శ్వం. మనం కేంద్రంలో ఉండే కాంతికి ఎంత దూరంలో ఉంటామో మన నీడ అంత పొడుగ్గా ఉంటుంది. అహంకారంతో సంతృప్తి పడేదేమిటి లేక ఎవరు? మనకు వ్యతిరేకత బలంగా ఉన్నప్పుడు మనతో అంగీకరించేవారు ఒక్కరున్నా మనకు ఆతను గొప్ప మిత్రుడైపోతాడు. ఎందుకని? ఇందుకు విరుద్ధంగా ఎవరైనా మనం చెప్పినది ఒప్పుకోకపోతే మన బ్యాలన్స్ పోతుంది.

అహాన్ని అదుపు చేయడం కంటే కూడా కోరికలను అదుపు చేయడం తేలిక. ఎందుకంటే ఒకసారి కోరిక నెరవేరిన తరువాత ఇక మళ్ళీ ఆ కోరిక పుట్టదు ఇప్పుడప్పుడే. మళ్ళీ మళ్ళీ ఆ కోరిక కలుగవచ్చునేమో గాని మధ్యలో ఉండే వ్యవధి ఎక్కువగానే ఉంటుంది. అంతేగాక తినాలన్న కోరిక, ఇంద్రియపరమైన కోరికలు చాలా వరకూ ప్రకృతిసహజంగా ఉండేవే. కాని అహానికి అసలు అంతే ఉండదు, నిరంతరం ఎడతెగకుండా కొనసాగుతూనే ఉంటుంది. అహం తన ఉనికి కోసం మిగిలినవాటి కంటే కూడా అధికారం మీద, పదవుల మీదే ఎక్కువగా వృద్ధి చెందుతూ ఉంటుంది. జంతు ప్రపంచానికీ మనకు మధ్య ఉండే వ్యత్యాసం ఈ లక్షణమే. మన ఎదుగుదలకు ఉపయోగపడవలసిన వస్తువే మన చైతన్య వికాసానికి విరుద్ధంగా పని చేస్తూంటుంది.

జంతువుల్లోనూ, వృక్షాల్లోనూ ఆ విధంగా అంటే, అహంకారపరంగా పతనమయ్యే అవకాశం లేదు కాని వాటికి ప్రయత్నపూర్వకంగా వికాసం చెందే అవకాశం కూడా ఉండదు. కాబట్టి మొక్కల్లాగానూ, జంతువుల్లాగానూ ప్రవర్తించడం వల్ల మనలో వికాసం కలుగదు, అవి అహంకార-రహితంగా ఉన్నప్పటికీ కూడా. మనం అహం యొక్క ఆగని కోరికల నుండి గాని దాని భారం నుండి గాని విముక్తి పొందగలిగేది కేవలం తేలికగా ఉత్సాహంగా తయారవడం వల్ల, ఆ అనంత మహాసాగరంలో విలీనమైపోవడం వల్ల,

అదృశ్యంగా ఉండే  దైవత్వంతో ఒక్కటైపోవడం వల్ల మాత్రమే సాధ్యపడుతుంది. అలాగాక మనం  బాహ్యప్రపంచంతో ఒక్కటై జీవిస్తే ఎప్పటికీ అంతులేకుండా అక్కడే ఇరుక్కుపోయి ఉండిపోతాం. ఇది  మన  చుట్టూ మనమే వల అల్లుకొని అందులో మనమే ఇరుక్కుపోయినట్లుంటుంది.

మనకున్న ప్రకృతిపరమైన లేక  ఇంద్రియపరమైన కోరికలు  నెరవేరాలంటే  ఈ  బాహ్యం అవసరం; బాహ్యంపై ఆధారపడవలసిందే. ఆ విధంగా ఆధారపడటం వల్ల మనం  కోరికలకు బానిసలామైపోతాం. ఒక  పులి ఒక లేడిని చంపిందంటే అది  జంతువులో స్వాభావికంగా ఉండే తత్త్వం మూలాన. ఒక  మగ  సింహం సంతానోత్పత్తి కోసం ఆరు  ఆడ  సింహాలను ఉంచుకుంటుంది. ఇది  ప్రకృతి. ఇంకా సరిగ్గా చెప్పాలంటే ఇది  బాహ్య ప్రకృతి. మనం రసగుల్లా, బిర్యానీ, పిజ్జా తినడం మానేయవచ్చునేమో గాని తినవలసిన అవసరం నుండి విముక్తులం కాలేము కదా. మరి  వ్యక్తి యొక్క అహం ఏ విధంగా తృప్తిపడుతుంది? అహం భగవంతుడు ప్రసాదించినదా? కాదు, స్వయంగా మనం  సృష్టించుకున్నదే. ఇది అదృశ్యంగా ఉండే ఆంతరంగిక లోకం నుండి ఉద్భవించినది.

మనకు దాహం గాని, ఆకలి గాని, లైంగికపరమైన అవసరాలను గాని తేలికగా అర్థం చేసుకోగలం – అవన్నీ అత్యవసరమైనవి  కాబట్టి, ప్రకృతి ప్రణాళికలో భాగం కాబట్టి. మరి అహం  కూడా ప్రకృతియొక్క కానుకేనా? కడుపు భారంగా ఇబ్బందికరంగా  ఉన్నప్పుడు దాని అర్థం ఇక  ఆహారం వేస్తే మరింత ఇబ్బంది కలుగుతుందన్న సూచనే, లోపలి నుండి వచ్చే సూచనే. అనవసరమైనవాటికి హెచ్చరికలే ఇవి. అహం  కూడా అనవసరమైనదే, అనవసరమైనదాన్ని నెరవేర్చడం శారీరక మానసిక, ఉద్వేగపరమైన, ఆధ్యాత్మిక ఆరోగ్యాలన్నిటికీ విరుద్ధమే అవుతుంది.

అవసరం గురించి ఎవరైనా మెయిల్ రాసిన ప్రతీసారీ సమాధానమైనా ఇస్తాను లేక  ఫైల్ చేసేస్తూంటాను. నేను స్పందించకపోతే ఆ  వ్యక్తి, “దాజీ, మీకు నాపై కోపంగా ఉందా?” అని వ్రాస్తాడు. “లేదు, నాకేమీ కోపం లేదు నీపైన” అని  నేను సమాధానం వ్రాయాలనుకుంటారు. అటువంటి ఉత్తర-ప్రత్యుత్తరాలు సంబంధించినవారందరూ కూడా ఇవన్నీ  అర్థంలేనివనీ, కాలాన్ని వృథా చేసేవీ అని తెలుసుకోవాలి. ఇలా  తమ  అహాన్ని బుజ్జగించి, గారాబం చేయాలని కోరుకునేవారు  హృదయ లోలోతుల్లోకి అసలు వెళ్ళలేరు. అహం  ఎప్పుడూ బయట  నుండి అవతలి వ్యక్తి తనపైనే దృష్టిని సారించాలని కోరుకుంటూ ఉంటుంది, సాధారణంగా తనవంటి  వారి నుండి గాని, లేక  తాను తనకు పూజ్య భావం కలిగిన వ్యక్తి నుండి గాని, వాళ్ళ దృష్టి తనపైనే ఉండాలని కోరుకుంటుంది.

ఎందుకని ఇలా తన వంటి వారి నుండే కోరుకుంటుంది? భారతదేశ పార్లమెంటులో సూట్లు, టయ్ లు వేసుకోవడం ఎందుకు? మిమ్మల్ని చూసి ఎవరు అసూయపడతారు?

రామకృష్ణ పరమహంస ముందు, స్వామి వివేకానంద సమక్షంలో వజ్రాల గొలుసు, బంగారు దారాలతో అల్లిన దుస్తులు ధరించడం వల్ల ఏమిటి ప్రయోజనం? వాళ్ళకేమైనా అసూయ కలుగుతుందా? నిజానికి వాళ్ళు పట్టించుకోకపోవడం వల్ల మీ అహం పటాపంచలైపోతుంది. అహం అనేది మిమ్మల్ని కేంద్రానికి దూరంగా సుదూర సరిహద్దుల్లోకి తీసుకువెళ్ళేది. అంత అవతలున్న సరిహద్దు నుండి హృదయం చెప్పేది వినాలంటే చాలా కష్టమైపోతుంది. వాస్తవానికి మీరు ఇతరులకు, ఇతరుల అభిప్రాయాలకు దగ్గరగా ఉన్నారు. అటువంటి ధోరణి ఆధ్యాత్మిక సాధకుడికి విషంతో సమానం.

అహం తనను తాను సాధారణంగా సమూహాలతో ఒక్కటిగా భావిస్తూ ఉంటుంది: ఉదాహరణకు మీ దేశం అన్నిటి కంటే గొప్ప దేశమని భావిస్తూ జాతీయ గర్వం పెంచుకోవచ్చు. శాస్త్రవేత్తలు, ఆధ్యాత్మిక వ్యక్తులు కూడా సంకుచితంగా వాళ్ళ భావాలు, వాళ్ళ అభిప్రాయాలే సరైనవిగా భావించవచ్చు. “నేను రైటని నాకు తెలుసు,” అనే జాడ్యం బహుశా మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద మహమ్మారి అనుకుంటా. ఈ

*వాత్సల్యం లోతైన ప్రేమగా మారుతుంది; ఆ ప్రేమ కరిగిపోయి చివరికి శరణాగతి స్థితిగా మార్పు చెందుతుంది; అప్పుడు ఈ అనుబంధం భక్తిగా పరిణతి చెందుతుంది.*

ప్రేమపుంజాన్ని దారి మళ్ళించేటువంటి కీలకమైన ఫిల్టర్ ఇది.

మన నమ్మకాల పట్ల, మన సిద్ధాంతాల పట్ల, మన దురభిమానాల పట్ల ఎంత ఎక్కువగా మమకారం ఏర్పరచుకుంటే అంత పెద్ద పెద్ద అవరోధాలు మనం ఈ ప్రేమపుంజానికి ఏర్పరుస్తూ ఉంటాం, అంత ఎక్కువగా గమ్యాన్ని చేరకుండా ఆపుతూ ఉంటాయి ఈ అవరోధాలు. మన ఉమ్మడి-అహం ముఖ్యంగా చాలా ప్రమాదకరం ఎందుకంటే అది దొమ్మి మనస్తత్త్వానికి దారితీస్తుంది. ఇది మనం మతోన్మాదంలో చూస్తూంటాం; సమాజాలు రాజకీయంగా ఈ విధంగా చీలినప్పుడు ఈ దురభిమానాలు ద్వేషానికి, హింసకు, ఒక్కోసారి యుద్ధాలకు కూడా దారి తీస్తాయి. అటువంటి వాతావరణాల్లో మన చుట్టూ ఉండేవాళ్ళు మనం ఇతరుల దృష్టికోణాలు అర్థం చేసుకోవడంలో సహాయపడకపోగా మనకుండే నమ్మకాలను మరింత బలోపేతం చేస్తూంటారు. ఫలితంగా మనం మరింత సంకుచిత మనస్కులుగా తయారవుతాం.

కాని అనుబంధం కూడా  మన  నేస్తం కావచ్చు. అందరినీ, అన్నిటినీ కలుపుకొనిపోయేటువంటి తత్త్వం వైపు తీసుకువెళ్ళగలదు. ఈ అనుబంధం నిజంగా ప్రేమపూర్వకంగా ఉంటే ఇది  సాధ్యపడుతుంది. అప్పుడు మన  ఎరుక విస్తరిస్తుంది. అదే ఆధ్యాత్మిక ప్రయాణం అంటే. మనం  ఈ అనుబంధాన్ని ఎలా  నేర్చుకుంటాం? తల్లిగర్భంలో ఉన్నప్పటి నుండే దీన్ని అనుభూతి చెందుతూ ఉంటాం. మనం  ఎదుగుతున్న కొద్దీ మనతో

మన  అంతరంగ  ప్రయాణానికి  భక్తి  ప్రాణప్రదమైనది; ఈ ప్రేమపుంజంతో ఎప్పుడూ కలిపి ఉంచేది ఈ భక్తే. ప్రేమపుంజానికి ఇంధనం  భక్తి అని  చెప్పడంలో అతిశయోక్తి లేదు.

అనుబంధం ఉన్నవాళ్ళతో కలిసినప్పుడల్లా  దీన్ని అనుభూతి చెందుతూ ఉంటాం. పిల్లల పట్ల వాత్సల్యం పెరుగుతుంది, సమానంగా ఉండేవారితో ప్రేమ పెరుగుతుంది. మన  పెద్దల పట్ల, మనకు మార్గదర్శనం చేసే మాస్టరుతోసహా మనకు ప్రేమ, నమ్మకము,  విశ్వాసము అన్నీ ఏర్పడతాయి. ఇదంతా అనుబంధం వల్ల కలిగేపరిణామాలే. మనం అంతరంగ  ప్రయాణంలో కొనసాగుతున్న కొద్దీ ఇది  తగ్గుతూ ఉంటుంది, పెరుగుతూ ఉంటుంది. “ఎవరిని ప్రేమించాలి?” “ఎవరితో కూడి ఉండాలి?” “ఎవరిని నమ్మడం?” వగైరా వంటి ప్రశ్నలు మనలను మనమే ప్రశ్నించుకుంటూ ఇవన్నీ  అనుభూతి  చెందుతూ ఉంటాం. వాత్సల్యం లోతైన ప్రేమగా మారుతుంది; ఆ ప్రేమ కలిగిపోయి చివరికి శరణాగతి  స్థితిగా  మార్పు చెందుతుంది; అప్పుడు ఈ అనుబంధం భక్తిగా  పరిణతి చెందుతుంది.

ఈ ప్రేమపుంజం కాంతి  వేగం కంటే వేగంగా కదులుతుంది. కాబట్టి ఈ ఫిల్టర్లన్నీ తొలగించేసుకోగలిగితే మనం  కేంద్రాన్ని తృటిలో చేరుకోవచ్చు. ఈ ఫిల్టర్లు సృష్టించిన అవరోధాలు ఈ ప్రేమపుంజం యొక్క దారి మళ్ళిస్తూ కేంద్రానికి దూరం చేస్తూ ఉంటే, మనం ఎంతగానో అనుభవిస్తూ ఉంటాం. దురభిమానం,  అసూయ, మాత్సర్యం, దురాశ, కోపం వంటి కొన్ని ఫిల్టర్లు చాలా గొప్పగా పని  చేస్తూ ఉంటాయి; వాటి ద్వారా దేన్నీ కూడా చొచ్చుకుపోనియ్యవు.  ఈ ప్రేమపుంజాన్ని అద్భుతాన్ని చేయనీయకుండా ఆపేస్తాయి.

ఈ  విషయంలో ప్రాచీన భారత సాంప్రదాయాల  ద్వారా మనం  నేర్చుకోవలసినది చాలా ఉందన్న ఎరుక పెరిగింది; ముఖ్యంగా భక్తి సూత్రాలు. మనం  సాధారణంగా భక్తి అంటే “ప్రేమ, అంకితభావం” అని  చెప్పుకుంటూ  ఉంటాం. కాని అంతకంటే  ఇంకా  చాలా

మౌలికమైనది. హృదయం ద్వారా అన్నిటితో అనుసంధానమైయున్న అనుభూతి భక్తి అంటే - వ్యక్తిగత చైతన్యానికి విశ్వ దివ్యచైతన్యానికీ మధ్య ఉండే అనుబంధం. భక్తి లేకుండా ఏమి ఆలోచించినా, ఏమి చేసినా యేదో కీలకమైనది మిస్సవుతున్నట్లే; ఉత్సాహానికి, ఆనందానికి కీలకమైన అంశం లేనట్లే; అందుకే ప్రయోజనం ఉండదు. మన అంతరంగ ప్రయాణానికి భక్తి ప్రాణప్రదమైనది; ఈ ప్రేమపుంజంతో ఎప్పుడూ కలిపి ఉంచేది ఈ భక్తే. ప్రేమపుంజానికి ఇంధనం భక్తి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

అహానికి ఆధిపత్య భాష, వ్యక్తిగత విజయాన్ని గురించిన భాషే తెలుసు, ప్రేమ భాష తెలియదు. వినయం, అజ్ఞాతంగా ఉండటం, తెరచిన విశాల హృదయం, ఇటువంటి వాటికి సంబంధించిన భాష అహంకారపూరితుడికి అర్థం కాని భాష, అస్సలు అర్థం కాదు. మనం కేంద్రం వైపుకు ప్రయాణిస్తున్నప్పుడు క్రమక్రమంగా ఒక వలయం నుండి మరొక వలయానికి, ఒక లోకం నుండి మరో లోకానికి కదులుతూ ఉంటాం. అప్పుడు గనుక సర్దుకోలేకపోతే, అప్పుడు కొత్త వాతావరణంలోకి ప్రవేశించిన ప్రతీసారీ ఇబ్బంది పడుతూ ఉంటాం. అందుకే మన మహర్షులు సౌశీల్యం చాలా అవసరమని చెబుతూంటారు; దీన్ని అఖలాఖ్ అంటారు. అనుభవం ద్వారా వాళ్లు తెలుసుకున్నారు కాబట్టి వాళ్ళకు తెలుసు; అంతరంగ వాతావరణం మారుతున్న కొద్దీ తదనుగుణంగా మన ప్రవర్తనలో కూడా సర్దుబాటు చేసుకోవాలి; ఈ సర్దుబాటు జరగడానికి ప్రేమ సహకరిస్తుంది. ఉదాహరణకు హృదయ క్షేత్రంలోని 2వ చక్రాన్ని చేరుకున్నామనుకోండి; అది దివ్యమైన శాంతికి, స్వేచ్ఛకు, ప్రశాంతతకు నిలయం; పదార్థంతో కూడిన బాహ్య ప్రపంచానికి చాలా దూరంగా ఉండే స్థితి. ఆ స్థితిలో ఉన్నప్పుడు మనం ప్రేమించే వ్యక్తులపై బిగ్గరగా

ఆ ప్రేమను మొత్తం ప్రపంచాన్నంతా ఆక్రమించేలా
పెంచుకోవాలి; నిజమైన భక్తి ఏర్పడాలంటే ఇదే మార్గం.
ఇటువంటి ఉదారత హృదయానికి ఏర్పడేది కేవలం
ఆధ్యాత్మిక సాధనతోనే.



అరవగలమా? అటువంటి బలవంతమైన ప్రవర్తన 2వ చక్రంలో ఉండే స్థితికి తగినట్లుగా ఉండదు.

అనంతం వైపు అనే గ్రంథంలో బాబూజీ ఒక చక్రం నుండి మరో చక్రానికి ఎలా ముందుకు సాగుతామో వర్ణిస్తారు. హృదయం యొక్క మొదటి చక్రంలో ధ్యానిస్తున్నప్పుడు మాస్టరు

జీవం పోసి మేలుకొల్పిన చైతన్య స్థితి యొక్క పూర్తి ఎరుకను కలిగి ఉండమని, ఆ తరువాత జీర్ణం చేసుకోమని, తద్వారా ఆ స్థితితో ఒక్కటైపొమ్మని చెప్తారు. ఈ ప్రక్రియ ద్వారా మనం సహజంగా మరింత మరింత ఎక్కువ అనుబంధాన్ని పెంపొందించుకోవడం జరుగుతుంది. 2వ చక్రంలో మనలను ముందుకు నడిపించేది, తరువాతి లోకానికి చేర్చేది తీవ్రమైన భక్తేనని ఆయన చెప్తారు. భక్తి యొక్క తీక్షణతను బట్టే రెండవ చక్రంలోకి ప్రవేశం లభిస్తుంది. ఇది మరింత లోతైన అనుబంధం – భక్తి. మూడవ చక్రంలో మనం ప్రేమ అనే అగ్నిని అనుభూతి చెందడం జరుగుతుంది; ఆ అనుభూతి దైవానుగ్రహాన్ని ఆకర్షిస్తుంది, అది మన ప్రయాణం ఇంకా ముందుకు సాగడానికి తోడ్పడుతుంది. ఇటువంటి లోతైన అనుబంధం ఎంత శక్తివంతంగా ఉంటుందంటే అది సాక్షాత్తు కేంద్రాన్నే స్పందించేలా చేస్తుంది. ఈ విధంగా ఒక లోకాన్ని దాటి మరో లోకానికి ఈ ప్రేమపుంజం ద్వారా ప్రయాణిస్తూ ఉంటాం.

మనం సంబంధాల ద్వారా ప్రేమను గురించి నేర్చుకుంటాం. ప్రేమలో మనకు శిక్షణనిచ్చేది ఈ సంబంధాలే. అనుబంధమే చిన్నవాళ్ళ పట్ల, కుటుంబ సభ్యుల పట్ల వాత్సల్యంగానూ, స్నేహంగానూ వ్యక్తమవుతూ ఉంటుంది. ఆ స్నేహభావమే, తనకు సమానమైనవారితో ప్రేమగా

సాధారణంగా ఆధ్యాత్మిక ప్రగతి ఈ విధంగా ముందుకు సాగుతుంది: అనుబంధం నుండి స్నేహం; స్నేహం నుండి ప్రేమ; ప్రేమ నుండి శ్రద్ధ.

మారుతుంది; కాని అహం ఇక్కడ కూడా అడ్డొస్తూ ఉంటుంది. ఇక్కడ జరగడానికి అవకాశం ఉన్న విచ్ఛిన్నాన్ని నివారించాలంటే స్వాధ్యాయం చాలా కీలకమైనది. ప్రేమలో నుండి బయటపడితే జరిగేది విచ్ఛిన్నమే, వినాశనమే.

అనుబంధం అనేది ప్రేమ పెంపొందడంలో చాలా అవసరమైన మెట్టే అయినప్పటికీ కూడా, ఇక్కడ చిక్కుకుపోయే అవకాశం కూడా ఉంది. ఏ స్థాయిలోనైనా మమకారం ఏర్పరచుకున్నట్లయితే మనం చిక్కుకుపోవచ్చు. ఉదాహరణకు మనం కేవలం కుటుంబంపైనే దృష్టిని కేంద్రీకరించినా, మన ప్రేమను సమాజంలోనికి విస్తరింపజేయలేము, లేక మానవాళికి తరువాతి స్థాయికి విస్తరింపజేయలేము లేక మొత్తం సృష్టికి వ్యాపింపజేయలేము. ప్రేమ యొక్క ప్రవాహం సంకుచితంగా ఉంటే మనం

అందరినీ ప్రేమించలేము. మనం ప్రేమించగలిగే సామర్థ్యాన్ని ఎప్పుడూ పెంచుకుంటూ ఉండాలి. ఆ ప్రేమను మొత్తం ప్రపంచాన్నంతా ఆక్రమించేలా పెంచుకోవాలి; నిజమైన భక్తి ఏర్పడాలంటే ఇదే మార్గం. ఇటువంటి ఉదారత హృదయానికి ఏర్పడేది కేవలం ఆధ్యాత్మిక సాధనతోనే.

సాధారణంగా ఆధ్యాత్మిక ప్రగతి ఈ విధంగా ముందుకు సాగుతుంది: అనుబంధం నుండి స్నేహం; స్నేహం నుండి ప్రేమ; ప్రేమ నుండి శ్రద్ధ. శ్రద్ధ అనేది చాలా గొప్ప సిద్ధి – నిజమైన విశ్వాసం శరణాగతిగా పరిణతి చెందినప్పుడు కలిగే సిద్ధి, శ్రద్ధ. మనం ఈ దశలన్నిటి గుండా ప్రయాణించడం జరుగుతుంది. కాని ఆ తరువాత ఏమి జరుగుతుంది? చివరికి మనం ఎక్కడికి చేరుకుంటాం? మనలను పరబ్రహ్మ తత్త్వంలో లయమయ్యే విధంగా సాఫీగా, ఇబ్బంది లేకుండా, అప్రయత్నంగా ఈ ప్రేమపుంజంపై ప్రయాణించేలా చేయడమే భక్తి యొక్క ప్రయోజనం. లయమవడం ద్వారా మన కోరికలకు సంబంధించిన ఫిల్టర్లు, ఉద్వేగాలకు సంబంధించిన ఫిల్టర్లు, మన అహానికి సంబంధించిన ఫిల్టర్లన్నీ పోవడం వల్ల మన మార్గం సుగమం అయిపోతుంది. మనం కేంద్రాన్ని చేరుకున్నాం అని మీరు అనుకోవచ్చు; కాని ఇంకా ఉంది ప్రయాణం. ఈ లయావస్థను చేరుకున్న తరువాతే అసలు యాత్ర నిజంగా ప్రారంభమయ్యేది! సరళంగా చెప్పాలంటే, కోరికలు పోగొట్టుకుంటే మోక్షం తప్పనిసరి; అహాన్ని వదుల్చుకుంటే లయావస్థ తృటిలో జరిగిపోతుంది.

ఇప్పుడు మనం కేంద్ర క్షేత్రంలోకి ప్రవేశిస్తాం. అందులో ఏడు వృత్తాలున్నాయి; వీటిని దేదీప్యమానమైన వలయాలంటారు (రింగ్స్ ఆఫ్ స్ప్లెండర్ ). అతి సూక్ష్మమైన అధిచేతనత్వాన్ని అనుభూతి చెందుతూ ముందుకు సాగుతూ ఉంటాం. ఈ క్షేత్రంలో చైతన్యం తన మూల స్వరూపాన్ని అసలు స్వరూపాన్ని ధరిస్తుంది. ఇది సత్యతత్త్వ సామ్రాజ్యం – కోరికలకు, ఉద్వేగాలకు, అహానికీ అతీతమైన లోకం. ఇక్కడ మనం సూక్ష్మమైన ఉనికి యొక్క వివిధ స్థాయిల గుండా ఉనికిరహితమైన స్థితి దిశగా ప్రయాణిస్తాం. కేంద్ర క్షేత్రం ఆటొమ్యాటిజం దశతో ప్రారంభమవుతుంది – ఆటోమ్యాటిజం అంటే అన్నీ అప్రయత్నంగా జరుగుతున్నాయన్న సూక్ష్మమైన ఎరుక. ఇక మనం చేసే ఏ పనిలోనూ కూడా కర్తృత్వ భావం ఉండదు. ఈ ఆటోమ్యాటిజం అప్రయత్నంగా తనంతతానుగా కలిగేది; ప్రకృతితో శృతి కలిగి ఉంటుంది.

ఆ తరువాతి దశలో ఈ ఆటోమ్యాటిజం అదృశ్యమైపోతుంది. దీన్ని తేలికగా అర్థం చేసుకోవాలంటే గాఢనిద్రలో ఉంటూ నిత్యజీవితంలో పని చేయడం ఎలాగో ఊహించుకుంటే అర్థమవుతుంది. ఇటువంటి తెలియని స్థితిలో చేసే కర్మల యొక్క ముద్రలు ఏర్పడవు. మానసిక స్థాయిలో ఆలోచనతో గాని లేక కర్మతో గాని ప్రమేయం ఉండదిక.

ఇంకా ముందుకు సాగిన తరువాత ఈ ప్రేమపుంజం మనలను కేంద్రానికి ఇంకా చేరువగా చేరుస్తుంది; ఈ తెలియని స్థితి ఇంకా పరిశుద్ధమై శుద్ధ అస్తిత్వంగా (ఐడెంటిటీగా) మారిపోతుంది. అన్ని పరిమితులూ పోయినట్లే ఇక; అయినా ప్రయాణం ఇంకా పూర్తవలేదు. కదలిక ఇంకా ఎక్కడో నిద్రాణంగా ఉంది.

అప్పుడు మనం కేంద్రం వైపుగా ఈదుతూ ఉంటాం. బాబూజీ కేంద్రాన్ని కదలికలేనిదిగా అభివర్ణిస్తారు. అంతే కాదు, "తనమట్టుకు తాను అనంతమైనది "గా కూడా అభివర్ణిస్తారు. అక్కడ కేవలం అత్యున్నత కోవకు చెందిన ఆశ్చర్యం, సంభ్రమం అనుభవంలోకి వస్తుంది. ఈ కదలిక లేని కేంద్రమే నిద్రాణమైన్ కదలికను సంరక్షించేది; అదే ఈ మొత్తం సృష్టికి కారణం.

ఈ కేంద్రం నుండి వచ్చే వెలుగు(లైట్) కేంద్ర క్షేత్రం యొక్క చివరి అంచు వరకూ ప్రయాణించి అక్కడ 'వలయం'గా మారుతుందని బాబూజీ వర్ణిస్తారు. ఆయన 'లైట్' అనే పదాన్ని వాడతారు; నిజానికి ఆ వెలుగును వర్ణించడానికి పదమే లేదనేవారు. బహుశా ఆ వెలుగు వల్లే కేంద్ర క్షేత్రానికి 'దేదీప్యమానమైన వలయాలు' అన్న పేరు వచ్చిందేమో. మీరేమనుకుంటున్నారు? మనకు తెలిసిందల్లా మనం కేంద్ర క్షేత్రంలో ప్రవేశించాలంటే ఆ వలయాన్ని దాటగలిగేది ఈ ప్రేమపుంజం ద్వారా మాత్రమేనని తెలుసు; దీనికి మాస్టరు మీద సంపూర్ణంగా ఆధారపడవలసి ఉంది.

హృదయపూర్వక ప్రార్థనలతో,

కమలేష్
కాన్హా శాంతి వనం.

శ్రీ కమలేష్ పటేల్ గారి 66వ జన్మదినోత్సవ సందర్భంగా

28 సెప్టెంబరు 2021

heartfulness
advancing in love

